www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 27 డిసెంబరు 2022

5

పశ్చిమ గోదావరి

ప్రముఖ వైద్యులు గంగాధర్‌రావు కన్నుమూత

భీమవరం రూరల్: పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు, టిబి, ఛాతి వ్యాధుల నిపుణులు డాక్టర్ కెవిఎ.గంగాధర్‌రావు(64) అనారోగ్యంతో సోమవారం కన్నుమూశారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న డాక్టర్ గంగాధరరావును తొలుత హైదరాబాద్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేసినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. అనంతరం మెరుగైన చికిత్స కోసం న్యూఢిల్లీ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం కన్నుమూశారు. నాలుగు దశాబ్దాలుగా భీమవరం పట్టణంలో వైద్య సేవలందిస్తున్న డాక్టర్ గంగాధర్ పేదల వైద్యునిగా పేరొందారు. వ్యాధులను గుర్తించడంలో, తక్కువ మందులతో రోగులకు వైద్య సేవలు అందించడంలో ప్రఖ్యాతిగాంచారు. అటువంటి సీనియర్ వైద్యులు తీవ్ర అనారోగ్యానికి గురై మృతి చెందడంతో పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన భౌతికకాయానికి మంగళవారం భీమవరంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

12,737 పింఛన్లు రద్దు..!

రెండు జిల్లాల్లో తీవ్ర ఆందోళనలో లబ్ధిదారులు

అధికారుల చుట్టూ తిరుగుతున్నా సమాధానం కరువు

ప్రత్యేక రేషన్‌కార్డులున్నా.. పాత కార్డుల ఆధారంగా నోటీసులు

15 రోజుల్లో సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో వెల్లడి

హౌస్‌హోల్డ్ సర్వేలో డిలీట్ ఆప్షన్ ఇవ్వని ప్రభుత్వం

సమస్య పరిష్కారం ఎలాగని ప్రశ్నిస్తున్న బాధితులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

'ఏలూరుకు చెందిన కె.రాజేష్ వికలాంగుడు. గత పదేళ్లుగా పింఛన్ తీసుకుంటున్నారు. వివాహమైన తర్వాత వారికి ప్రత్యేక రేషన్‌కార్డు సైతం వచ్చింది. రాజేష్ తమ్ముడు నాలుగు చక్రాల వాహనం కొనుగోలు చేశాడని రాజేష్‌కు పింఛన్ నిలుపుదల చేస్తున్నట్లు నోటీసులు ఇచ్చారు. అదేమని అడిగితే మీ ఆధార్ నెంబర్ పాత రేషన్‌కార్డుకు అనుసంధానమై ఉందని, అందువల్ల పెన్షన్ ఆగిపోయినట్లు చెబుతున్నారు. పాత రేషన్ కార్డుతో లింకు తొలగించే ఆప్షన్‌ను ప్రభుత్వం నిలిపివేసిందని, తాము ఏమీ చేయలేమని అధికారులు చేతులెత్తేశారు.'

రాజేష్ ఒక్కడే కాదు. రెండు జిల్లాల్లో పింఛన్ నిలిపివేస్తున్నట్లు నోటీసులు జారీ చేసిన 12,737 పింఛన్‌దారుల పరిస్థితి ఇదేవిధంగా ఉంది. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పింఛన్‌దారుల్లో తీవ్ర అలజడి రేపుతోంది. అన్ని రకాల అర్హతలున్నా పింఛన్లు రద్దు చేయడం ఏమిటని అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా సమాధానం చెప్పేవారే లేకుండాపోయారు. ఏలూరు జిల్లాలో 2.18 లక్షల పింఛన్లు, పశ్చిమగోదావరి జిల్లాలో 2,65,813 పింఛన్లు ఇస్తున్నారు. వీరిందరినీ ఎన్నో వడపోతల తర్వాత అర్హులుగా ఎంపిక చేశారు. ఇప్పుడు ఆకస్మాత్తుగా పింఛన్లు రద్దు చేస్తున్నట్లు నోటీసులు జారీ చేశారు. మీ కుటుంబ వివరాలను పరిశీలించాక జిఒ నెం.174 ప్రకారం కింది కారణాల వల్ల మీకు పింఛన్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు నోటీసుల్లో పేర్కొన్నారు. నోటీసుల్లో పేర్కొన్న కారణాల్లో అత్యధికం 300 యూనిట్లు దాటినట్లు విద్యుత్ బిల్లు, నాలుగుచక్రాల వాహనాలు, ప్రభుత్వ ఉద్యోగం ఉన్నట్లు పేర్కొన్నారు. వాస్తవానికి అధికారులు పేర్కొన్న కారణాలు ఏవీ వారికి వర్తించడం లేదు. అధికారులు నోటీసులు జారీ చేసిన పింఛన్‌దారులంతా పూర్తి అర్హత కలిగి ఉన్నారు. అధికారులు చూపిన కారణాలు అత్యంత దారుణంగా ఉన్నాయని చెప్పొచ్చు. హౌస్‌మేపింగ్‌లో



మండలాభివృద్ధి అధికారి గారి కార్యాలయము

తేది : 21/12/2022

పెంషన్ ఐడి : 105474145

నోటీసు

వాహనం సంఖ్య: AP37DP9929

మండలాభివృద్ధి అధికారి

(THIS NOTICE SYSTEM GENERATED.SIGNATURE NOT REQUIRED)

డిలీట్ ఆప్షన్ తీసేసి, 15 రోజుల్లో సమాధానం ఇవ్వాలంటే నోటీసులిచ్చిన పింఛన్‌దారులు ఏవిధంగా ఇస్తారో అధికారులు సమాధానం చెప్పాలి. జనవరిలో కొత్త పింఛన్లు మంజూరు చేయాల్సి ఉంది. పింఛన్ల సంఖ్య పెరగకుండా రకరకాల కారణాలు చూపి ఉన్న పింఛన్లను తొలగిస్తున్నారని విమర్శలు విన్పిస్తున్నాయి. కుమారులకు కరెంటు బిల్లు 300 యూనిట్లు దాటితే ప్రత్యేక రేషన్‌కార్డు ఉన్నప్పటికీ తల్లిదండ్రులకు సంబంధించిన పింఛన్ ఆపేయడం, తమ్ముడికి ప్రభుత్వ ఉద్యోగం, అన్నకు ప్రత్యేక రేషన్‌కార్డు ఉన్నా పింఛన్ నిలిపివేయడం, కుటుంబ సభ్యుల్లో వేరొకరు నాలుగు చక్రాల వాహనం కొనుగోలు చేస్తే రేషన్‌కార్డులు ప్రత్యేకంగా ఉన్నా పింఛన్ ఆపేస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. టిడిపి ప్రభుత్వంలో ప్రజాసాధికారిత సర్వేలో కుటుంబ సభ్యులందరినీ కలిపి హౌస్‌హోల్డ్ మేపింగ్ చేశారు. ఇది జరిగి ఎనిమిదేళ్లు దాటిపోయింది. హౌస్‌హోల్డ్ మేపింగ్‌లో డిలీట్ ఆప్షన్ ఇవ్వకుండా పింఛన్లను ఆపేస్తున్నారు.

ఆధారాలు ఇచ్చినా ప్రయోజనం శూన్యం

నాలుగు చక్రాల వాహనాలు ఉన్నట్లు నోటీసులు ఇవ్వడంతో రవాణాశాఖ కార్యాలయం నుంచి వాహనం లేనట్లు లేఖ తెచ్చి బాధితులు అధికారులకు ఇస్తున్నారు. విద్యుత్ బిల్లు 300 దాటలేదని వివరాలతో విద్యుత్‌శాఖ నుంచి లేఖ తెచ్చినా, భూములు లేవని రెవెన్యూ అధికారుల నుంచి ఆధారాలు తెచ్చి అధికారులకిచ్చినా పింఛన్ పునరుద్ధరణ జరగడం లేదు. అందుకు కారణం హౌస్‌హోల్డ్ సర్వేలో డిలీట్ ఆప్షన్ ఇవ్వకపోడమే. అసలు విషయాన్ని పక్కనపెట్టి 15 రోజుల్లో అర్హత నిరూపించుకోవాలని అధికారులు కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు. నోటీసులిచ్చిన పింఛన్లు అన్నీ ఇదేతీరుగా ఉన్నాయి. వెంటనే హౌస్‌హోల్డ్ సర్వేకు సంబంధించి డిలీట్ ఆప్షన్ ఇచ్చి సమస్యను పరిష్కరించాలని బాధితులు కోరుతున్నారు. ఇప్పటికైనా కల్లబొల్లి మాటలు ఆపి పింఛన్ నిలిపివేస్తూ ఇచ్చిన నోటీసులను వెనక్కి తీసుకోవాలని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

పింఛన్ నిలిపివేస్తే పోరాటమే

అల్లాడి నటరాజు, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు

వికలాంగులకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించకపోవడంతో పెన్షన్ ఇస్తున్నారు. పెన్షన్ ఇవ్వడం ప్రభుత్వ కనీస బాధ్యత. వికలాంగులకు సమాన భాగస్వామ్యం ఇవ్వాలని చట్టం చెబుతోంది. చట్టాలను పక్కన పెట్టి వికలాంగుల పెన్షన్‌లు తొలగిస్తున్నారు. ఇచ్చిన నోటీసులను వెనక్కి తీసుకుని పెన్షన్లను కొనసాగించాలి. లేకపోతే వికలాంగులంతా ఐక్యంగా పోరాటానికి దిగుతాం.

పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వ విధానాలే ఆటంకం

సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.నర్సింగరావు

ప్రజాశక్తి - తణుకు రూరల్

మాట్లాడుతున్న నర్సింగరావు

ఆక్వా, స్పిన్నింగ్, గ్రానైట్ వంటి భారీ పరిశ్రమలు మూత పడుతున్నాయంటే ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితమేనని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు, విశాఖ ఉక్కుపరిశ్రమ పోరాట కమిటీ ఛైర్మన్ సిహెచ్.నర్సింగరావు అన్నారు. సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చే రాయితీలు 10 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌ని అదానిప్రదేశ్‌గా మార్చడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గంగవరం, కృష్ణపట్నం పోర్టులను కార్పొరేట్లకు అప్పగించడం, కృష్ణపట్నం జెన్‌కో విద్యుత్ కర్మాగారాన్ని అదానీకి అప్పగించడం దుర్మార్గమన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను దక్షిణకొరియా పోస్కోకి కట్టబెట్టాలని కేంద్ర ప్రభుత్వ తీవ్రంగా ప్రయత్నిస్తుందన్నారు. తణుకు పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ప్రాంతమని, అయితే నేడు పరిశ్రమలు వెనుకబడిపోయాయని అన్నారు. అన్ని పరిశ్రమల్లో స్థానికులకు 75శాతం ఉద్యోగాలు కల్పించాలని, ఈ చట్టాన్ని రాష్ట్రమంతటా అమలు చేయాలని కోరారు. జనవరి 1, 2, 3 తేదీల్లో భీమవరంలో జరిగే సిఐటియు రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని, రెండో తేదీన నిర్వహించే ప్రదర్శన, బహిరంగ సభలో కార్మికులు, ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభలో గత మూడేళ్లలో కార్మికవర్గం ఎదుర్కొన్న సవాళ్లపై చర్చించి భవిష్యత్తు కార్యక్రమాలకు రూపకల్పన చేస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసంబద్ధ విధానాల వల్ల యాజమానులే కంపెనీలు మూసేస్తున్నామని ప్రకటించే పరిస్థితి ఏర్పడిందన్నారు. కోవిడ్ కాలంలో కార్మికులు ఉపాధి కోల్పోయారన్నారు. జీతాలు తగ్గిపోయాయని, నిజ వేతనాలు పడిపోయాయని, ప్రభుత్వం ధరలు విపరీతంగా పెంచిందని విమర్శించారు. గతంలో ఉన్నటువంటి జీతం కూడా ప్రస్తుతం లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. మళ్లీ కరోనా ఉధృతమైతే ఏర్పడే ఇబ్బందులు చాలా తీవ్రంగా ఉంటాయన్నారు. ప్రభుత్వ విధానాలు కార్పొరేట్లకు, యజమానులకు అనుకూలంగా ఉన్నాయన్నారు. బిజెపి నేతలు దేశభక్తి గురించి జపం చేస్తారని, విదేశీ కంపెనీలకు విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అపపగించడంతో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో కుమ్మక్కై కార్మికులను వంచిస్తున్నారన్నారు. కార్మిక చట్టాల్లో సారాన్ని అంతా తీసేసి కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందన్నారు. కోడ్‌లు అమలులోకి రాక ముందే అమలు చేసేయడం దారుణమన్నారు. దీంతో కార్మిక శాఖలు నిర్వీర్యమైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని, దీనికి పర్యవేక్షణ లేకపోవడమే ప్రధాన కారణమన్నారు. ఇప్పటికైనా ఈ సమస్యలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యలన్నింటిపై సిఐటియు రాష్ట్ర మహాసభలో చర్చిస్తామన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్, ఉపాధ్యక్షురాలు అడ్డగర్ల అజయకుమారి, ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ జోనల్ ప్రధాన కార్యదర్శి పిఎల్.నర్సింహారావు, నేత గార రంగారావు పాల్గొన్నారు.

నిర్ణీత సమయంలో వినతులు పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

స్పందనలో వచ్చిన వినతులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. స్థానిక కలెక్టరేట్లో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ సమస్యలపై 148 వినతులను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కరించేలా జిల్లా, మండలస్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్పందనలో అందిన అర్జీలను రీఓపెన్ కాకుండా స్పష్టతతో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జెవి.మురళీ, ఇన్‌ఛార్జి డిఆర్ఒ దాసి రాజు, డిపిఒ ఎం.నాగలత, డిఎల్‌డిఒ కెసిహెచ్.అప్పారావు, భీమవరం డిఎస్‌పి బి.శ్రీనాథ్ పాల్గొన్నారు.

రైస్‌కార్డు దరఖాస్తులను విధిగా ఇకెవైసి చేయాలి

రైస్‌కార్డు దరఖాస్తులను విధిగా ఇకెవైసి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మండలస్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా ఆమె మండలస్థాయి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ ఇకెవైసి చేయని పక్షంలో కార్డు జనరేట్ కాదన్నారు. పింఛన్‌దారులకు కొందరికి నోటీసులు జారీ చేశామని, అవన్నీ ప్రింట్ తీసుకొని ప్రతిఒక్కటీ పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో జెసి జెవి.మురళీ, ఇన్‌ఛార్జి డిఆర్ఒ దాసి రాజు అధికారులు పాల్గొన్నారు.

రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని పేరుపాలెం సౌత్ బెల్లంకొండవారిమెరకలో ఫుల్టాన్ ప్రయివేటు ఫైనాన్స్ సంస్థ వేధింపులకు బలైన భారతి, అంజమ్మ కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం బాధిత కుటుంబాన్ని సంఘం నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కేవలం రుణ వాయిదా చెల్లింపులో 20 రోజులు ఆలస్యమైందని ఇంటికి తాళం వేస్తామని బెదిరించడం ఏమిటని ప్రశ్నించారు. అత్తా కోడలు మృతికి కారణమైన వ్యక్తులను తక్షణం అరెస్ట్ చేసి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల చిట్టిబాబు, కొత్తపల్లి నాగరాజు, సప్పల సంపత్‌రావు పాల్గొన్నారు.

రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి: ఐద్వా

ప్రయివేటు ఫైనాన్స్ సంస్థ వేధింపుల కారణంగా పేరుపాలెంలో అత్తా కోడలు ప్రాణాలు కోల్పోవడంపై ఐద్వా జిల్లా కమిటీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.పద్మజ, పి.పూర్ణ ఒక ప్రకటన విడుదల చేశారు. తక్షణం ఆ కుటుంబాలకు రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియాగా చెల్లించి ఆదుకోవాలని, ప్రయివేటు ఫైనాన్స్ సంస్థపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఫైనాన్స్ సంస్థ బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి: సిపిఎం

భీమవరం: ప్రయివేటు ఫైనాన్స్ సంస్థ వేధింపులకు తాళలేక బలైపోయిన కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని సిపిఎం జిల్లా కమిటీ కోరింది. సంబంధిత ప్రయివేటు ఫైనాన్స్ సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ కమిటీ జిల్లా కార్యదర్శి బి.బలరాం ఒక ప్రకటన విడుదల చేశారు. మొగల్తూరు మండలం పేరుపాలెంసౌత్ బెల్లంకొండవారిమెరకకు చెందిన అత్తా కోడళ్లు ప్రయివేటు ఫైనాన్స్ సంస్థ వేధింపులకు బలైపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఈ నెల వాయిదా సకాలంలో చెల్లించలేమని సదరు ఫైనాన్స్ కంపెనీకి తెలియజేసినప్పటికీ

ప్రయివేటు ఫైనాన్స్ బాధిత కుటుంబాలకు వ్యకాస నేతల పరామర్శ



బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న నేతలు

వారు ఇంటికి వచ్చి ఇంటిని స్వాధీనం చేసుకుంటామని భయభ్రాంతులకు గురి చేయడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. ఆందోళనకు గురైన అత్తా కోడళ్లు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, దీనికి కారణమైన ఫుల్టన్ ఫైనాన్స్ కంపెనీపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.

భీమవరంలో నివాళులర్పిస్తున్న నేతలు, కుటుంబ సభ్యులు

ప్రజల కోసం పోరాడిన నాగయ్యవర్మ

52వ వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం

ప్రజాశక్తి - భీమవరం

నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పోరాడిన వ్యక్తి మైలా నాగయ్య వర్మ అని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం అన్నారు. భూపోరాట యోధుడు, అమర వీరుడు, సిపిఎం నాయకుడు, వ్యవసాయ కార్మికోద్యమ ముద్దుబిడ్డ మైలా నాగయ్యవర్మ 52వ వర్ధంతి స్థానిక సుందరయ్య భవనం వద్ద సిపిఎం, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బలరాంతోపాటు నాగయ్యవర్మ కుటుంబ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి ఆధ్వర్యాన ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ మైలా నాగయ్యవర్మ తోకతిప్ప గ్రామంలో ఒక సామాన్య కుటుంబంలో జన్మించి చిన్ననాటి నుండే దేశభక్తి భావాల్ని, సామాన్య ప్రజల పట్ల, పీడిత ప్రజల పట్ల అనురాగాన్ని పెంచుకున్నారన్నారు. పేదల సమస్యలు పరిష్కారం కావాలని, పేదలకు, అట్టడుగు వర్గాలకు భూమి దక్కాలని పోరాడిన యోధుడు నాగయ్యవర్మ అని కొనియాడారు. తాను నమ్మిన ఆశయానికి, సిద్ధాంతానికి అంకితమై తన ఉద్యోగాన్ని వదులుకుని, కుటుంబసభ్యుల సహకారంతో పీడిత ప్రజల ఉద్యమానికి అంకితమయ్యారన్నారు. తోకతిప్ప, కొత్తపూసలమర్రు, దొంగపిండి, కలవపూడి తదితర ప్రాంతాల్లో ఉన్నటు వంటి వేలాది ఎకరాల బంజరుభూములు భూస్వాముల సొత్తుకాదు పేదలకు దక్కాలని భూపోరాటానికి నాంది పలికిన యోధుడన్నారు. ఆ ఉద్యమానికి ఆయన స్వయంగా నాయకత్వం వహించారని, ఈ పోరాటం ఫలితంగా అనేక పేద కుటుంబాలకు భూమి దక్కిందని తెలిపారు. కలవపూడి పెత్తందార్లు ఇది ఓర్వలేక చర్చలకు అని పిలిచి దారి కాచి హత్య చేశారన్నారు. నాగయ్యవర్మ ఆశయాలతో పేదలందరినీ ఐక్యం చేసి పెద్దఎత్తున భూపోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని బలరాం చెప్పారు. ఈ కార్యక్రమంలో మైలా నాగయ్యవర్మ కుటుంబ సభ్యులు, సిపిఎం జిల్లా నాయకులు జెఎన్‌వి.గోపాలన్, బి.వాసుదేవరావు, ఎం.వైకుంఠరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భీమవరం రూరల్: భూపోరాట యోధుడు మైలా నాగయ్యవర్మకు సోమవారం కొత్తపూసలమూరు, తోకతిప్ప గ్రామాల్లో ఘనంగా నివాళులర్పించారు. నాగయ్య వర్మ విగ్రహానికి ఆయన కుమారుడు, రిటైర్డ్ జడ్జి మైలా రామ్మూర్తివర్మ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిరుమాని ఏడుకొండలు, సిపిఎం మండల కార్యదర్శి ఇంజేటి శ్రీనివాస్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు రామకృష్ణ మాట్లాడుతూ పేదలకు భూములు పంచాలని తన జీవితాన్నే ధారబోసిన భూపోరాట యోధుడు నాగయ్య వర్మ అని కొనియాడారు. కార్యక్రమంలో బొడ్డు లక్ష్మీపతి, తోటి శుభకరరావు, తిరుమాని శ్రీను, వాతాడి నాగరాజు, తిరుమాని వెంకటేశ్వర్లు, పొన్నాల పండు తదితరులు పాల్గొన్నారు.

భీమవరంలో రూరల్‌లో..

ఎగసిన అగ్ని కీలలు..!

ఏడాది భారీగా పెరిగిన అగ్నిప్రమాదాలు

అనుమతుల్లేని ఫ్యాక్టరీలపై చర్యలు శూన్యం

ప్రమాదం జరిగితే గానీ స్పందించరా?

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

పచ్చని పశ్చిమగోదావరి గడచిన మూడేళ్ల కాలంలో అగ్నికీలల్లో చిక్కుకున్నట్లయింది.. ఎటు చూసినా పచ్చదనంతో కనిపించే పశ్చిమగోదావరి జిల్లాలో మునుపెన్నడూ లేనివిధమైన భారీ అగ్నిప్రమాదాలు చోటు చేసుకోవడం జిల్లావాసులను కలవరపాటుకు గురిచేసింది. దీనికితోడు ఎంతోమంది మృత్యువాత పడటం అగ్నిమాపకశాఖలోని డొల్లతనాన్ని కూడా బయటపెట్టింది.

కరోనా ఆరంభమైన తర్వాత అడపాదడపా అక్కడక్కడ చిన్నపాటి ప్రమాదాలు జరిగినా ఇటీవల కాలంలో తాడేపల్లిగూడెం రూరల్ మండలం కడియద్ద గ్రామంలో బాణసంచా తయారీ కేంద్రంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నలుగురు దుర్మరణం పాలవడం అందరినీ కలవరపాటుకు గురిచేసింది. దాంతో పాటుగా పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు సమీపంలోని ఫుడ్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. పశ్చిగోదావరి జిల్లా చింతలపూడి పట్టణంలో పెట్రోల్ బంక్ పక్కన గల కాంప్లెక్స్‌లో గోపాలకష్ణ ఆటోమొబైల్ షాపులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగింది. పెట్రోల్ బంక్ పక్కన ఉండటంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. షాపులోని గల స్పేర్ పార్ట్‌లు కాలిపోయాయి. సకాలంలో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఇలా చూసుకుంటూ పోతే చిన్నాచితక ప్రమాదాలు సంఖ్య అయితే చెప్పనవసరం లేదు. ఏలూరు నగరంలోనే ఓ ఎలక్ట్రిక్ బైక్‌ల దుకాణంలో మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో అనేక వాహనాలు అగ్నికి ఆహుతయ్యాయి. వీటన్నింటినీ పరిశీలిస్తే అగ్నిమాపకశాఖ అధికారులు పర్యవేక్షణా లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

నిబంధనలు పాతర..!

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో సుమారు 120 పైచిలుకు ఫ్యాక్టరీలున్నట్లు అగ్నిమాపకశాఖ అధికారుల వద్ద సమాచారం ఉంది. వీటికితోడు మరికొన్ని అనుమతుల్లేని ఫ్యాక్టరీలు అనేకం ఉన్నాయి. ముఖ్యంగా ఈ ఫ్యాక్టరీల్లో ఎక్కువగా తణుకు ప్రాంతంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో ఎక్కువగా ప్లాస్టిక్ వ్యర్థాలతో రిసైక్లింగ్ చేసే ఫ్యాక్టరీలు నడుస్తున్నాయి. అందులో పనిచేసే కార్మికులకు కనీస భద్రత కూడా ఉండడం లేదు. ఎక్కువశాతం బీహార్, ఒడిషా వంటి ప్రాంతాలకు చెందిన కార్మికులను ఈ ఫ్యాక్టరీల్లో కార్మికులుగా పెట్టుకుంటున్నారు. హైదరాబాద్‌లో ఈ తరహా ఫ్యాక్టరీల్లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంటే సుమారు 17 మంది వరకూ ప్రాణాలు కోల్పోయారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో అలాంటిది జరగలేదు కానీ ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతం ఉన్న ఫ్యాక్టరీల్లోనూ సుమారు 80 వరకు మాత్రమే అగ్నిమాపకశాఖ దగ్గర తిరిగి తమ అనుమతులను రెన్యూవల్ చేసుకోగా, మిగిలిన ఫ్యాక్టరీలు రెన్యూవల్ చేసుకోకుండా నడుస్తున్నట్లు సమాచారం. వీటితో పాటుగా జిల్లాలో చాలావరకూ భవంతులకు, ఆసుపత్రుల్లో అగ్నిమాపక వస్తువులు కూడా ఉండడం లేదు. ఏదో అగ్నిమాపక వారోత్సవాల సమయంలో అధికారులు తూతూ మంత్రంగా అవగాహన కల్పిస్తున్నారే తప్ప వారిపై చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ముసునూరు మండలం అక్కిరెడ్డిగూడెంలో జరిగిన ఘటన.. (ఫైల్‌ఫోటో)

తీవ్రమైన ప్రమాద సంఘటనలు..

ఏలూరు జిల్లా ముసునూరు మండలం అక్కిరెడ్డిగూడెంలోని ఫోరస్ (పారాసిట్మల్ కెమికల్ పౌడర్ తయారీ) కంపెనీలో అర్ధరాత్రి సమయంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. యూనిట్-4లో రియాక్టర్ పేలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 12 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఫ్యాక్టరీలో సుమారు వెయ్యి మంది కార్మికులు మూడు షిఫ్టుల్లో ఎనిమిది గంటల చొప్పున పనిచేస్తున్నారు. ఆఖరిదైన మూడో షిఫ్టు రాత్రి పది గంటలకు ప్రారంభమైంది. ఈ షిఫ్టులో మొత్తం 150 మంది కార్మికులు విధులకు హాజరయ్యారు. మొత్తం నాలుగు బ్లాకుల్లో వీరంతా పనిచేస్తున్న సమయంలో నాలుగో బ్లాకులోని రియాక్టర్ ఒక్కసారిగా పేలింది. దీంతో ఆ సమయంలో అక్కడ మొత్తం 18 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరిలో ఐదుగురు అక్కడికక్కడే సజీవదహనమయ్యారు.

పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం శివారు పెంటపాడు సమీపంలోని ఫుడ్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఫుడ్ ఫ్యాట్స్ అండ్ ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం కారణంగా ఒక్కసారిగా ఎగసిపడ్డాయి. ఆయిల్‌లో మిక్స్‌చేసే కెమికల్ సాల్వెంట్ ఆయిల్ తయారీ కేంద్రంలో ఒక్కసారిగా బాయిలర్ పేలుడు సంభవించడంతో మంటలు ఎగిసిపడ్డాయి. మంటలు ఎగిసిపడిన సమయంలో అక్కడ ఉన్న ఎనిమిది మంది కార్మికుల్లో జగన్నాథపురానికి చెందిన మల్లి అనే వ్యక్తి సజీవదహనమయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి వెళ్లి మంటలు అదుపు చేశారు.

పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం గ్రామీణ మండలం కడియద్దలో గుట్టుచప్పుడు కాకుండా అన్నవరం అనే వ్యక్తి నిర్వహిస్తున్న దీపావళి మందుగుండు తయారీ కర్మాగారంలో భారీ పేలుడు సంభవించింది. ఇందులో పనిచేసేందుకు చుట్టుపక్కల గ్రామాలైన ఊనగట్ల, జగ్గన్నపేట, కడియద్దకు చెందిన నిరుపేదలు ప్రాణాలు కోల్పోయారు. రాత్రి సమయంలోకూడా బాణసంచా తయారు చేస్తుండగా ఒక్కసారిగా పేలుడు సంభవించింది. దీంతో బాణసంచా మందుగుండు సామగ్రి తీవ్రతకు షెడ్డు గోడలు పగిలిపోయి పూర్తిగా ధ్వంసమైంది. అక్కడ పనిచేస్తున్న కూలీలు చెల్లాచెదురుగా ఎగిరిపడ్డారు. వీరిలో నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు క్షతగాత్రులయ్యారు. మృతుల శరీర భాగాలు చుట్టుపక్కల ముక్కలుముక్కలుగా పడ్డాయి. సుమారు కిలోమీటరు దూరంలో పడ్డాయంటే పేలుడు ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతుంది. సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇళ్లుసైతం కంపించడంతో ప్రజలు బెంబేలెత్తిపోయారు. చుట్టుపక్కల ఇళ్ల గోడలు సైతం నెరలు తీశాయి. ఈ ఘటనతో స్థానికులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సైతం ఉలిక్కిపడ్డారు.

తాడేపల్లిగూడెం శివారులోని ఫుడ్‌ఫ్యాట్స్‌లో జరిగిన ప్రమాదం.. (ఫైల్‌ఫోటో)

విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత : మంత్రి వనిత

ప్రజాశక్తి - నరసాపురం

విద్య, వైద్యంతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి రూ.వేలాది కోట్లు కేటాయించి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని మంత్రి తానేటి వనిత అన్నారు. నరసాపురం పట్టణం 21వ వార్డు ఎన్‌టిఆర్ కాలనీలో జడ్‌పి స్కూల్ పక్కన రూ.1.5 కోట్లతో ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సోమవారం ప్రారంభించారు. రూ.1.2 కోట్లతో 29వ వార్డులో వైఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నుంచి 30వ వార్డు వరకు సిసి రోడ్డు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆమెతో పాటు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎంఎల్‌ఎ ముదునూరి ప్రసాదరాజు, జిల్లా పరిషత్ ఛైర్మన్ కవురు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ నిరుపేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ వెంకటరమణ, ఎఎంసి ఛైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, ఎంపిపి మైలాబత్తుల సోని, జెడ్‌పిటిసి సభ్యులు తిరుమాని బాపూజీ, డిప్యూటీ డిఎంహెచ్‌ఒ వి.ప్రసాద్, పురపాలక సంఘం కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

సిఐటియు వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఆకివీడు

సిఐటియు వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఉద్యోగ, కార్మిక ప్రయోజనాలతో పాటు దేశ ప్రజల ప్రయోజనాల కోసం సిఐటియు పని చేస్తుందని ఆ సంఘం మండల కార్యదర్శి కె.తవిటినాయుడు అన్నారు. స్థానిక రైస్‌మిల్లు వర్కర్స్, మేస్త్రీల సమావేశం సోమవారం సాయంత్రం సంఘ నాయకుడు తమ్మిశెట్టి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వచ్చే నెల 2, 3, 4 తేదీల్లో భీమవరంలో జరగనున్న సిఐటియు 16వ రాష్ట్ర మహాసభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు బొర్రా శీను, కొట్టు నారాయణ, పైలా శ్రీను, ముద్దే లక్ష్మయ్య, బుర్ర సత్యనారాయణ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో మిల్లర్ల దోపిడీని అరికట్టాలి

భీమవరం :ధాన్యం కొనుగోలులో మిల్లర్ల దోపిడీని అరికట్టాలని కోరుతూ జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతికి కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ దృష్టికి అనేక సమస్యలను తీసుకెళ్లారు. తేమశాతం పేరుతో మిల్లర్లు రైతులను అన్ని విధాల దోచుకుంటున్నారన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో తీసుకుంటున్న తేమశాతాన్ని ఏ మిల్లర్లు కూడా ప్రామాణికంగా తీసుకోవట్లేదన్నారు. మరోపక్క సంచుల సమస్య తీవ్రంగా ఉందన్నారు. హమాలి రవాణా ఖర్చులు వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని కోరారు.

కనకరత్నమాలకు పలు అవార్డులు

ప్రజాశక్తి - ఆచంట

భీమలాపురం గ్రామానికి చెందిన శ్రీదేవి ఆర్యవైశ్య మహిళా సీనియర్ నాయకురాలు, వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు కనకరత్నమాలకు బెస్ట్ సర్వీస్ యాక్టివిటీ, బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డులు లభించాయి. వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ నెల్లూరు శ్రీ కస్తూరిదేవి కళ్యాణ మండపంలో రెండు రోజులపాటు వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కార్యక్రమాలు నిర్వహించినట్లు కనకరత్నమాల తెలిపారు.

ప్రపంచస్థాయి కార్యక్రమానికి కిరణ్‌ప్రసాద్ హాజరు

ప్రజాశక్తి - ఉండి

తానా ప్రపంచ స్థాయి హాస్య అవధాన కార్యక్రమంలో ఉండి గ్రామానికి చెందిన విజయలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ గొట్టే కృష్ణ కిరణ్ ప్రసాద్ పాల్గొన్నారు. ఆదివారం రాత్రి భారత కాలమానం ప్రకారం 8:30 గంటల నిమిషాలకు ఉత్తర అమెరికా తెలుగు సంఘం అత్యంత ప్రతిష్టాత్మకంగా సాహిత్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ స్థాయి హాస్య అవధాన కార్యక్రమంలో ప్రేక్షకుడిగా ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ స్థాయి సాహిత్య వేత్తలు, హాస్యబ్రహ్మలు, వివిధ కళలకు చెందిన పలువురు పాల్గొన్నారు.

'మాంటిస్సోరి' విద్యార్థులకు పలు పతకాలు

ప్రజాశక్తి - తణుకు

60వ జాతీయస్థాయి స్కేటింగ్ హాకీ పోటీల్లో తమ స్కూల్ విద్యార్థి బంగారు పతకం సాధించాడని స్థానిక మాంటిస్సోరి స్కూలు డైరెక్టర్ అనపర్తి ప్రకాష్‌రావు తెలిపారు. రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీ నుంచి 22వ తేదీ వరకు బెంగళూరులో నిర్వహించిన ఈ పోటీల్లో తమ స్కూల్లో ఆరో తరగతి చదువుతున్న జి.జశ్వంత్ పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచినట్లు ఆయన చెప్పారు. ఆ విద్యార్థికి రూ.ఐదు వేల నగదు బహుమతిని అందించారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలోని బెనారస్ హిందూ యూనివర్శిటీ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహించిన కరాటే పోటీల్లో మాంటిస్సోరి స్కూల్ విద్యార్థులు ఏడో తరగతి చదువుతున్న కె.లలిత బంగారు పతకం, రెండో తరగతి విద్యార్థి పి.తోమోగ్నేష్ వెండి పతకం, మూడో తరగతి విద్యార్థి కె.రిత్విక్ వెండి కాంస్య పతకం సాధించారు.

ఉండిలో 'గడపగడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి - ఉండి

ఉండి రెండో సచివాలయం పరిధిలో సోమవారం నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్, వైసిపి ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహరాజు పాల్గొని మాట్లాడారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కమతం సౌజన్య బెన్నీ, ఉప సర్పంచి గొట్టుముక్కల కల్యాణ వర్మ, ఎంపిపి శ్రీహరినారాయణరాజు, జెడ్‌పిటిసి సభ్యులు రణస్తుల కనక దుర్గ పాల్గొన్నారు.

ఘనంగా సిపిఐ వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి - ఉండి

దేశ కోసం, ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని సిపిఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. సిపిఐ 98వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఉండి మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ జెండాను భీమారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వెంకట్రావు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సర్పంచి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కాళ్ల

దొడ్డనపూడి గ్రామం పల్లెపాలెం ప్రాంతంలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో మత్తే సరోజినికి చెందిన ఒక తాటాకిల్లు పూర్తిగా కాలి దగ్ధమైంది. విషయం గ్రామ సర్పంచి కొల్లి సుబ్బారావు తన వంతు సాయంగా రూ.ఐదు వేలు అందించారు. కొల్లి సురేష్ చేతుల మీదుగా ఈ ఆర్థిక సాయం అందించారు. కర్పూటి సత్తెమ్మ పేద కుటుంబానికి రూ.నాలుగు వేలు అందించారు.

నేరాలు - ఘోరాలు

పేకాట స్థావరాలపై దాడులు

ప్రజాశక్తి - ఉండి

మండలంలోని వాండ్రం గ్రామంలో పేకాట స్థావరాలపై ఉండి పోలీసులు సోమవారం దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.4750 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఉండి ఎస్ఐ కె.గంగాధరరావు తెలిపారు. మండలంలోని పేకాట, గుండాట, కోడి పందేలు వంటి అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహించిన, ఆడినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఉండి ఎస్ఐ కె.గంగాధరరావు హెచ్చరించారు.

కాళ్ల : మండలంలోని ప్రాతపెరక గ్రామంలో పేకాట స్థావరంపై కాళ్ల ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి తన సిబ్బందితో సోమవారం దాడి చేశారు. ఈ దాడిలో ఎనిమిదిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.8,650 నగదు, 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు.

పాలకోడేరు : మండల పరిధిలోని కుముదవల్లిలో పేకాట స్థావరంపై పాలకోడేరు పోలీసులు సోమవారం దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.11,165 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రామచంద్రరావు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

కల్లుగీత వృత్తి రక్షణకు చట్టం చేయాలి

మాజీ ఎంఎల్‌ఎ దిగుపాటి రాజగోపాల్

ప్రజాశక్తి - వీరవాసరం

మారియ్య స్థూపం వద్ద నివాళి అర్పిస్తున్న రాజగోపాల్

కల్లుగీత వృత్తికి రక్షణ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకురావాలని మాజీ ఎంఎల్‌ఎ దిగుపాటి రాజగోపాల్ విజ్ఞప్తి చేశారు. గీత కార్మికోద్యమ నాయకుడు జుత్తిగ మారియ్య 16వ వర్థంతి బుధారాయుడుచెరువు సమీపంలోని స్మారక స్తూపం వద్ద సోమవారం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కడలి పాండు అధ్యక్షతన నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కల్లుగీత కార్మికులు మారియ్యకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ మారియ్యతో ఉన్న అనుబంధాన్ని వివరించారు. నాడు గీత కార్మికులను ఆబ్కారీ శాఖ వారు శారీరకంగా, మానసికంగా ఎన్నో ఇబ్బందులు పెట్టేవారని, వృత్తికి రక్షణ లేని సమయంలో కల్లుగీత కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేశారన్నారు. నాడు మారియ్య అంటే అన్ని కులాల వారికి పెద్దగా ఉండేవారన్నారు. నాడు ఐఎఎస్ అజయ్‌కల్లాం కల్లు తాగి దాని ప్రాధన్యతను గుర్తించారని తెలిపారు. నేడు ప్రభుత్వమే మద్యం పాలసీతో గీత వృత్తిని నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రభుత్వ స్థలాల్లోని తాటి, ఈతచెట్లకు పన్ను లేకుండా గీత కార్మికులకు అప్పగించాలన్నారు. అధికారం లేనప్పుడు ఒక విధానం, అధికారం వచ్చిన తరువాత మరో విధానంతో ఈ ప్రభుత్వాలు బడుగు, బలహీన వర్గాలను చిన్నచూపు చూస్తున్నాయన్నారు. వైసిపి ప్రభుత్వం కులాలవారీగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటికి నిధులివ్వకుండా ఛైర్మన్లను ఉత్సవ విగ్రహాలు చేశారన్నారు. మోడీ విధానాల వల్ల రానున్న రోజుల్లో బడుగు, బలహీనవర్గాల వారికి మరింత నష్టం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జుత్తిగ నరసింహమూర్తి, నేతలు బొక్కా చంటి, బొంతు శ్రీనివాస్, కేతా జ్యోతిబసు, మైగాపుల రాంబాబు, బొబ్బనపల్లి సూర్యచంద్రరావు, కవురు సుబ్బారావు, చింతపల్లి చినవీరాస్వామి పాల్గొన్నారు.

భూ సేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

జాతీయ రహదారుల భూసేకరణ పక్రియను త్వరితగతిన పూర్తిచేసి నిర్మాణాలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణాలపై సంబంధిత అధికారులతో సోమవారం ఆమె చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారుల నిర్మాణంలో ఆకివీడు మండలం దుంపగడప, పాలకొల్లు మండలం పూలంపల్లిలో గుర్తించిన ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉండి, శృంగవృక్షం, భీమవరం ఆర్‌ఒబిల నిర్మాణాలకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జెవి.మురళి, నరసాపురం సబ్ కలెక్టర్ సూర్యతేజ, భీమవరం ఆర్‌డిఒ దాసిరాజు, ఎన్‌హెచ్-165 ఇఇ జి.సంజీవనాయుడు, డిఇఇ ఎం.శ్రీనివాసరావు, ఎన్‌హెచ్-216 ఎఇఇ ఎన్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఫిష్ ఆంధ్ర అవుట్‌లెట్ల ఏర్పాటుకు లబ్ధిదారులను గుర్తించి త్వరితగతిన రుణాలను మంజూరు చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో జిల్లాలో ఫిష్ ఆంధ్ర అవుట్‌లెట్ల ఏర్పాటుపై సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే గుర్తించిన 135 మంది లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు అందించడానికి చర్యలను వేగవంతం చేయాలన్నారు. ఇప్పటికే నరసాపురం, పాలకొల్లులో ఒక్కొక్క యూనిట్ రూ.పది లక్షలతో రెండు యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఎ పీడీ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, మత్స్య శాఖ ఎడి ఇ.ఆనందరావు, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎన్ఎన్‌వి.రమణ,డిపిఎం ఎస్.కుసుమకుమారి పాల్గొన్నారు.

వైద్యుడు గంగాధర్‌రావు మృతి పట్ల సిపిఎం దిగ్భ్రాంతి

ప్రజాశక్తి - భీమవరం

భీమవరంలో ప్రముఖ వైద్యులు కెవిఎ.గంగాధరరావు మృతి పట్ల సిపిఎం జిల్లా, పట్టణ కమిటీలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా కార్యదర్శి బి.బలరాం, కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్, పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరావు, పట్టణ ప్రజల సంక్షేమ నాయకులు ఎం.వైకుంఠరావు విచారం వ్యక్తం చేసి సంతాపం తెలిపారు. గంగాధరావు ప్రజలకు విలువైన వైద్య సేవలందించారని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పేరుపాలెం బీచ్‌లో పటిష్ట చర్యలు చేపట్టాలి

పేరుపాలెం బీచ్‌లో వరుస ప్రమాదాలు జరగడం బాధాకరమని బలరాం విచారం వ్యక్తం చేశారు. సముద్ర స్నానానికి వెళ్లి కొటికలపూడి అరవింద్, యాళ్ల రాజేష్ నీటి మునిగి మృతి చెందడంపై సంతాపం తెలిపారు. ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా బీచ్‌లో పటిష్ట చర్యలు చేపట్టాలని కోరారు.

ఆశాజనకంగా ఆర్‌టిసి లాభాలు

భీమవరం రూరల్ :గత ఆర్థిక సంవత్సరంలో పశ్చిమగోదావరి జిల్లాకు రూ.3.74 ఆదాయం రాగా ఈ ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ 25 నాటికే 3.97 ఆదాయాన్ని ఆర్జించి గత సంవత్సరపు ఆదాయాన్ని అధిగమించినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వినియోగదారులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి ఎపిఎస్ ఆర్‌టిసి ఎప్పుడూ కృషి చేస్తుందన్నారు. డోర్ డెలివరీ సేవలను కూడా విజయవంతంగా వినియోగదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. తక్కువ ఛార్జీతో తక్కువ సమయంలో వస్తు రవాణా సేవలను ఆర్‌టిసి అందిస్తుందన్నారు.

ఎస్ఆర్‌కెఆర్ కళాశాలకు నాక్ ఎ ప్లస్ గ్రేడ్

ప్రజాశక్తి - భీమవరం రూరల్

భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాలకు జాతీయ స్థాయిలో నాక్ ఎ ప్లస్ గ్రేడ్ లభించిందని ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ఎస్ఆర్‌కె.నిషాంతవర్మ చెప్పారు. కళాశాలకు ఎ ప్లస్ గ్రేడ్ వచ్చిన సందర్భంగా సోమవారం కళాశాలలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే తమ కళాశాల ప్రథమ స్థానంలో నిలిచిందని వెల్లడించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.జగపతిరాజు మాట్లాడుతూ డిసెంబర్ 15, 16 తేదీల్లో నాక్ బృందం తమ కళాశాలలో పర్యటించి అన్ని విభాగాలు పరిశీలించి ఈ గ్రేడ్‌ను ప్రకటించిందని తెలిపారు.

ఐద్వా మహాసభ సందర్భంగా పతాకావిష్కరణలు

ప్రజాశక్తి - తణుకు రూరల్

మహిళలపై రోజురోజుకు అత్యాచారాలు పెరిగిపోతున్నాయని, బాలికలను కూడా రక్షించుకోలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు కె.నాగరత్నం అన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో కేరళలో జరిగే ఆలిండియా మహాసభను జయప్రదం చేయాలని 20వ వార్డు చింతలపూడివారి వీధిలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగరత్నం మాట్లాడుతూ ఐద్వా ఆలిండియా మహాసభ కేరళలోని తిరువనంతపురంలో జనవరి 6, 7, 8, 9 తేదీల్లో జరుగుతాయని తెలిపారు. ఈ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా టౌన్ కమిటీ సభ్యురాలు సిహెచ్.అన్నపూర్ణ, సిహెచ్.వాణి, పి.రమాదేవి, ఎల్.మంగతాయారు, ఎం.లక్ష్మి, ఎస్.పద్మ, వరలక్ష్మి, దేవి, స్వాతి, పార్వతి పాల్గొన్నారు.

ఆకివీడు : ప్రజాతంత్ర మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పట్టణంలో సోమవారం పలుచోట్ల పతాకావిష్కరణ చేశారు. రానున్న జనవరి 6, 7, 8 తేదీల్లో కేరళలో జరగనున్న ఐద్వా జాతీయ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. పట్టణంలో మూడు కేంద్రాల్లో పతాకావిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు డోకల లక్ష్మి, కార్యదర్శి సందక ఉదయ కుమారి, కె.పార్వతి, జి.లావణ్య, వాసంశెట్టి సత్యవతి, బి.కుమారి, కె.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

హెల్మెట్ ధారణ తప్పనిసరి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

పట్టణ ట్రాఫిక్ ఐలాండ్ వద్ద సోమవారం ట్రాఫిక్ ఎస్ఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో హెల్మెట్ డ్రైవ్ నిర్వహించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారు హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే జరిమానా విధిస్తామన్నారు. వారితో హెల్మెట్లు కొనిపించి వాటిని ధరించేలా చేసి కౌన్సెలింగ్ నిర్వహించారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి రంగ

ప్రజాశక్తి - కాళ్ల

మండల కేంద్రమైన కాళ్లలో వంగవీటి మోహన్ రంగ 34వ వర్ధంతి కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. కాళ్ల మండల కాపు సంక్షేమ సేన అధ్యక్షులు తోట నాగబాబు, కాళ్ల జనసేన పార్టీ అధ్యక్షులు బండారు సోమేశ్వరరావు, నియోజకవర్గ కాపు సంక్షేమ సేన యూత్ అధ్యక్షులు చవ్వాకుల వీరభద్రరావు ఆధ్వర్యంలో పూలదండలు వేసి నివాళులర్పించారు.

ఆచంట : బడుగు బాలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేసిన ఉద్యమ నేత వంగవీటి మోహన్ రంగా అని ఆచంట మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షులు సుంకర సీతారామ్ కొనియాడారు. కొడమంచిలి కాపుల వీధిలో వంగవీటి మోహన్‌రంగా 34వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. రంగ చిత్రపటానికి సుంకర సీతారామ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

వీరవాసరం : వంగవీటి మోహన్‌రంగా వర్ధంతిని కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. తూర్పుచెరువు గట్టుపై ఉన్న వంగ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తోలేరు, నవుడూరు, రాయకుదురు, కమతాలపల్లిలో నిర్వహించారు.

నరసాపురం టౌన్ :బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి రంగా అని జనసేన పార్టీ నరసాపురం నియోజకవర్గ నాయకులు బొమ్మిడి నాయకర్ అన్నారు. రంగా 34వ వర్ధంతి సందర్భంగా నరసాపురం జనసేన పార్టీ కార్యాలయంలో రంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కొప్పర్రు, నరసాపురం పట్టణాల్లో రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఉండి : జనసేన ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తుగ నాగరాజు ఆధ్వర్యంలో మండలంలోని చెరుకువాడ గ్రామంలో రంగ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. రంగ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.

పాలకొల్లు : పాలకొల్లు మారుతి థియేటర్ సెంటర్‌లో రంగ విగ్రహానికి జెడ్‌పి ఛైర్మన్ కవురు శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు అడబాల వెంకట రమణ, చందక సత్తిబాబు పాల్గొన్నారు. మాజీ ఎంఎల్‌సి మేకా శేషుబాబు, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీ విడివిడిగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. జనసేన నేతలు చేగొండి సూర్య ప్రకాష్, ఉన్నమట్ల ప్రేమ్ కుమార్ ప్రసాద్ పాల్గొన్నారు.

'కృష్ణా జిల్లాకు రంగ పేరు పెట్టాలి'

కృష్ణాజిల్లాకు వంగవీటి రంగ పేరు పెట్టాలని మాజీ ఎంపి చేగొండి హరరామజోగయ్య ముఖ్యమంత్రి జగన్‌కు లేఖ రాశారు. రంగ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసిన నాయకులుగా పేరొందిన దామోదరం సంజీవయ్య పేరును కర్నూలు జిల్లాకు, శ్రీకాకుళం జిల్లాకు జ్యోతి రావు పూలే పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.

రైతులకు అండగా ఉంటాం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

జగన్మోహన్ రెడ్డి అధికారంలో వచ్చిన తర్వాత రైతుల పరిస్థితి దయనీయంగా తయారైందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబ్జి విమర్శించారు. వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ మీటర్లు బిగింపు కార్యక్రమం నిరసిస్తూ పెడతాడేపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద జిల్లా తెలుగు రైతు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మీటర్ల బిగింపు కార్యక్రమాన్ని వైసిపి ప్రభుత్వం వెనకకు తీసుకునే వరకు తెలుగు రైతు సంఘం తరపున రైతులకు అండగా ఉంటామన్నారు. అనంతరం ఎలక్ట్రికల్ సబ్ డివిజన్ ఇంజినీర్ పేరున వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ తాడేపల్లిగూడెం రూరల్ మండల అధ్యక్షుడు పరిమి రవికుమార్, పెంటపాడు మండల అధ్యక్షులు కిలపర్తి వెంకట్రావు పాల్గొన్నారు.

రైస్‌మిల్లు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి - పెంటపాడు

తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న నాయకులు

మండలంలోని పత్తిపాడు గ్రామంలో ఉన్న కల్యాణ రైస్ మిల్లు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రంగారావు, జిల్లా కమిటీ సభ్యులు పుల్లారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ కల్యాణ రైస్ మిల్లు 2012లో ఆగిపోయిందని, కార్మికులకు పెండింగ్ వేతనాలు, పిఎఫ్ ఇఎస్ఐ రావాల్సి ఉన్నాయని తెలిపారు. కార్మికులకు బకాయిలు చెల్లించాలని పెంటపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐకు వినతిపత్రం అందించినట్లు చెప్పారు. సమస్య పరిష్కారమయ్యేవరకు మిల్లులో ఉన్న ఏ మెటీరియల్ కూడా బయటికి వెళ్లకుండా నిలిపివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు చిర్ల పుల్లారెడ్డి, పెనగంటి దుర్గ, కాకి లక్ష్మణరావు, సింగారపు అప్పారావు, కె.అరుణ, పి.పుష్ప, కె.సోమరాజు, మేరీ, ఇందిర కుమారి, పైడి రాజు, వెంకట్రావు, దుర్గారావు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ రామరాజు సైకిల్ యాత్ర ప్రారంభం


సైకిల్ యాత్రను ప్రారంభిస్తున్న సీతారామలక్ష్మి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఉండి ఎంఎల్‌ఎ మంతెన రామరాజు నియోజకవర్గంలోని గ్రామాల్లో పర్యటించేందుకు చేపట్టిన సైకిల్ యాత్రను టిడిపి జిల్లా అధ్యక్షురాలు, పార్టీ భీమవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట సీతారామలక్ష్మి సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. మండలంలోని చినఅమిరం గ్రామంలో ఎంఎల్‌ఎ రామరాజు స్వగృహం వద్ద నుంచి బయలుదేరిన సైకిల్ యాత్రకు ప్రకాశంచౌక్ సెంటర్‌లో టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి డ్వాక్రా, అంగన్‌వాడీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు మామిడిశెట్టి ప్రసాద్ పాల్గొన్నారు.

పాలకోడేరు : చిన్న అమిరం వద్ద సైకిల్ యాత్రను సీతారామలక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి ఆక్వా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. చిన్న అమరంలో ప్రారంభమైన ఈ సైకిల్ యాత్ర భీమవరం పట్టణం మీదుగా విస్సాకోడేరు, గొరగనముడి, పెన్నాడ, శృంగవృక్షం, కొండేపూడి, వేంద్ర, పాలకోడేరు, గొల్లలకోడేరు, గరగపర్రు, మోగల్లు, కోరుకొల్లు మీదుగా మైప వరకు సాగింది.

పలుచోట్ల 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి - భీమవరం రూరల్

పట్టణంలోని 3, 10 వార్డుల్లో క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జిలు ఎండి నౌషాద్, గంటా త్రిమూర్తుల ఆధ్వర్యంలో సోమవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. తొలుత శ్రీనివాస సెంటర్‌లోని నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలతో నివాళు లర్పించారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ జగన్ అసమర్ధ పాలనతో రాష్ట్ర అభివృద్ధి అగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి, రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, డ్వాక్రా, అంగన్‌వాడీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు మామిడిశెట్టి ప్రసాద్, పాల్గొన్నారు.

పెనుమంట్ర : పెనుమంట్రలో వంగవీటి రంగ విగ్రహానికి మాజీ మంత్రి, టిడిపి పొలిటికల్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాముడూరు, పొలమూరు గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు.

పాలకొల్లు రూరల్ : మండలంలోని అరట్లకట్ట గ్రామంలో ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో సోమవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్మల మాట్లాడుతూ జగన్ అరాచక పాలన సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పాల్గొన్నారు.

క్లస్టర్లు, బూత్ కన్వీనర్లతో పితాని సమీక్ష

పెనుగొండ : రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి తీసుకురావాలని ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ అన్నారు. మండలంలోని దేవ గ్రామంలో సోమవారం క్లస్టర్లు, బూత్ కన్వీనర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలు, కన్వీనర్లు సమిష్టిగా రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. అనంతరం బూత్ కన్వీనర్లకు, కో-కన్వీనర్లకు నియామక పత్రాలు అందించారు.

జిల్లా హాకీ జట్టు ఎంపిక

ప్రజాశక్తి - పాలకోడేరు

రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ హాకీ పోటీలకు పశ్చిమ గోదావరి జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు జిల్లా హాకీ అధ్యక్షులు కలిదిండి ఆనంద రాజు తెలిపారు. భీమవరం పట్టణంలోని భారతీయ విద్యాభవన్స్ క్రీడా ప్రాంగణంలో ఎంపిక పోటీలను నిర్వహించి జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు విశాఖపట్టణంలో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ హాకీ పోటీల్లో పశ్చిమ గోదావరి జిల్లా జట్టు పాల్గొంటుందని తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన వారిలో శృంగవృక్షం జెడ్‌పి ఉన్నత పాఠశాల, భీమవరం సెయింట్ మేరీస్ పాఠశాల, భారతీయ విద్యా భవన్స్, ఆదిత్య జూనియర్ కళాశాలలకు చెందిన క్రీడాకారులు ఉన్నట్లు తెలిపారు.

ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

భీమవరం ఆనంద ఇన్‌లో ఏర్పాటు చేసిన సంక్రాంతి సేల్ ఎగ్జిబిషన్‌ను సోమవారం శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేను రాజు ప్రారంభించారు. 26, 27, 28 తేదీల్లో ఈ ఎగ్జిబిషన్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. మోషన్‌రాజు మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్‌లు మహిళలను ఆకర్షించే విధంగా ఉందని, ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఆయనతో పాటు వైసిపి సీనియర్ నాయకులు వాసర్ల ముత్యాలరావు ఉన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేత

ప్రజాశక్తి - వీరవాసరం

ప్రభుత్వం అందిస్తున్న ట్యాబ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని విద్యావిధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు సన్నద్ధం కావాలని సర్పంచి గెడ్డం భారతీభాస్కరావు అన్నారు. రాయకుదురు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సోమవారం విద్యార్థులకు సర్పంచి చేతులమీదుగా ట్యాబ్‌లు అందించారు.

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, TANUKU

O.S.535/2020

Between:
Bank of Baroda (Erstwhile vijaya Bank), Tanuku ...Plaintiff
Vs
Metla Narayanarao another ...Defendants

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు: 1.మెట్ల నారాయణరావు, S/o.రామారావు, హిందువు, పురుషుడు, 40 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2.తోలేటి పాండురంగారావు, S/o.నరసింహారావు, హిందువు, పురుషుడు, 39 సం॥లు, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించినను మీకు అమలు జరగనందున శ్రీకోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. ఏమనగా మీరు ది.28-12-2022 తేదిన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పైకోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.

N.Ravi Shankar
Advocate, Tanuku.

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, TANUKU

O.S.373/2020

Between:
Bank of Baroda (Erstwhile vijaya Bank), Alamuru ...Plaintiff
Vs
Arepalli Leelavathi another ...Defendants

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు: 1.ఆరేపల్లి లీలావతి, W/o.రాఘవులు, హిందువు, స్త్రీ, కొంతేరు, H/o.అడవిపాలెం, యలమంచిలి మండలం.
2.వేముల సుబ్బలక్ష్మి, W/o.చిరంజీవి, హిందువు, స్త్రీ, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించినను మీకు అమలు జరగనందున శ్రీకోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. ఏమనగా మీరు ది.28-12-2022 తేదిన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పైకోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.

D.S.V.Krishnaji
Advocate, Eluru.

IN THE COURT OF THE V JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD

O.S. No. 1868 of 2020

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager & Authorized Officer. ...Plaintiff
And
Sri.T.Suresh, ...Defendant

To
Sri.T.Suresh, S/o.Ranga Rao, Aged about 35 years, Occ:Contractor, R/o. H.No.2-2-26, L.R.Pet, 3rd Street, Near Ramalayam, Polakol, West Godavari District, A.P-534260.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.2,06,165-19 ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 06-01-2023.

In case of your failure to attend before the Court on 06-01-2023 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)

T. Bhagya Raju & Associates,
Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, NirmalRatnaAprts,
Opp: R.S.Brothers, Chandanager,
Gangaram Village, **HYDERABAD**-50.